

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 188 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 08, జూన్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్







# రాజరికపు పోకడలో.. రాజకీయ నాయకులు!

ఖద్దర్ చొక్కా కరుకు తనానికి నష్టాన్ని వాటిల్లచేస్తున్నారు
ఆదర్శవంతమైన విలువలను అథాపాతాళానికి తొక్కేస్తున్నారు
చట్టాలను బలవంతంగా లొంగదీసుకుంటున్నారు
న్యాయస్థానాలను శాసిస్తున్నారు
ప్రజల జీవితాలలో ఉన్న కాస్త వెలుగును పోగొడుతున్నారు
రాజకీయాలను శాసించడం కోసం రాజమార్గాలను ఎంచుకుంటున్నారు
నేరస్తులను పెంచి పోషిస్తున్నారు
అక్రమ ఆస్తిదారులను అక్కున చేర్చుకుంటున్నారు
అవినీతి అధికారులతో ప్రభుత్వ కార్యాలయాలను పెంది పోషిస్తున్నారు
దేశంపై నాయకులు చేసే దాడులను, కుట్రలను అరికట్టాలి : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

దేశంలో సమానత్వంలోపిస్తుందని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు. ప్రభుత్వాల పలుకుబడిని ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులకు దారా దత్తం చేస్తున్నట్లుగా దేశ భవిష్యత్తును తాకట్టు పెట్టే విధంగా రాజకీయాలు కొనసాగుతుండడం దేశ ప్రజల ప్రయోజనాలను విలువ లేకుండా చేసే ప్రయత్నం లోని భాగమేనన్నారు.అధికార శక్తి కొలది ప్రజలకు మేలు చేయాల్సిన రాజకీయ నాయకులు ప్రజలను నమ్మిస్తూ మోసం చేయడం ఖద్దర్ చొక్కాలోని విలువలను ప్రదర్శిస్తున్నట్లుగా అను భూతిని పొందుతున్నారని విమర్శించారు.ప్రజా వ్యతిరేక శక్తులకు ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులకు కావలసినంత విలువలనిస్తూ రాజకీయ అధికార పదవుల లోనికి ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులను పాలి భాగస్తులను చేస్తూ దేశ పాలనను కొనసాగించడం తీవ్రంగా పరిగణించాల్సి ఉంటుందన్నారు. ఒకవైపు దేశం ఆర్థికంగా వెనుకబడిపోతునే మరోవైపు ప్రజలపై పెను బారాన్ని మోపడాన్ని రాజకీయ అధికార దుర్వినియోగంగా భావించాల్సి ఉంటుందన్నారు.ప్రజల కొరకు ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాలు,రాజకీయ నాయకులు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి పని చేసేది పోయి ప్రజాస్వామ్య విలువలను దిగజారుస్తూ ప్రజలచే ఎన్నుకోబడినామనే సంగతులను మర్చిపోయి రాజకీయ పదవుల్లో కొనసాగుతున్నారని తీవ్రంగా విమర్శించారు.అధికారాన్ని చలాయించడం కోసం అన్ని ప్రభుత్వ శాఖలను గుప్పిట్లో పెట్టుకుని

- మిగతా 2లో..

## కిషన్ రెడ్డి సంగతి జూన్ 15 తర్వాత తేలుస్తా..

బరాబర్ జవాబిస్తా: సీఎం రేవంత్ రెడ్డి
హైదరాబాద్ అభివృద్ధిని కేంద్ర మంత్రి అడ్డుకుంటున్నారని తీవ్ర ఆరోపణలు
మెట్రో, మూసీ, రీజనల్ రింగ్ రోడ్డు పనులకు ఆటంకాలు సృష్టిస్తున్నారని విమర్శ
ఉప్పల్ నియోజకవర్గంలో రూ.1600 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
రాజకీయాలకు అతీతంగా నగరాభివృద్ధికి కట్టుబడి ఉన్నానని స్పష్టీకరణ

5



## ఏపీలో '108' సేవలకు కొత్త రూపు

ఆంధ్రప్రదేశ్‌లో సమూలంగా మారిన 108 అంబులెన్స్ సేవలు
జూన్ 2025 నుంచి మే 2026 వరకు 7.78 లక్షల అత్యవసర కేసులకు సేవలు
భవ్య హెల్త్ కేర్‌తో కలిసి అధునాతన టెక్నాలజీ వినియోగం
1.13 లక్షల రోడ్డు ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్‌లో చికిత్స
లక్షకు పైగా గర్భిణులను ఆసుపత్రులకు సురక్షితంగా తరలింపు




2

## సోమవారం ప్రజావాణి.. ప్రజల సమస్యల పరిష్కారానికి వినతుల స్వీకరణ

5

## వ్యభిచారం, డ్రగ్స్ దందాపై భారీ ఆపరేషన్

స్పా సెంటర్లలో పోలీసుల దాడులు, అక్రమాల గుట్టురట్టు
నిర్వాహకులు,దళారుల అరెస్టులు,భవన యజమానులకూ హెచ్చరికలు



3




## కచరా రాతలలో కసాయి మోజు

ఎంగిలి ఇస్తారకులు ఏరుకునేటోడి పని అని అనుమానం
తన వెనుక ఉన్న షాడో రాజకీయ నాయకుడు ఎవరు
ఎమ్మెల్యే అల్లుని సేవలు దగ్గరుండి చూస్తే తెలుస్తుంది
నగరంలో అసలు పంచాయితీ దారులు ఎవరు ?
భూకబ్జాదారులను ,పసిగట్టలేని కసాయి రాతలు రాయిస్తుంది ఎవరు?
ప్రజల మేలు కొరకు పైస ఖర్చు పెట్టనివాళ్ళు మాట్లాడుతున్నారు
పేద ప్రజల ఆరోగ్యలకు, పేద విద్యార్థుల చదువులకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే అల్లుడు వివిర్
అతి త్వరలో బయటకు రాబోతున్న కచరా గాని దందా

2

# సీకేఎం కళాశాలలో రియల్ ఎస్టేట్ దందా..?

**సూపరింటెండెంట్‌పై తీవ్ర ఆరోపణలు,**
**రాజకీయ-పోలీసు, అండదండలపై కూడా చర్చ జరగాలి**
**పై అధికారి (ప్రిన్సి) వాటా ఎంత?**




**వరంగల్ / జై భీమ్ న్యూస్ :**

వరంగల్ నగరంలోని చారిత్రక సీకేఎం కళాశాల ప్రస్తుతం విద్యా వాతావరణం కంటే వివాదాస్పద ఆరోపణలతో వార్తల్లో నిలుస్తోంది. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన విద్యాసంస్థలో కీలక పదవిలో ఉన్న సూపరింటెండెంట్, తన విధి నిర్వహణను పక్కన పెట్టి భారీ రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లో మునిగిపోయారని స్థానికంగా తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. కళాశాల పరిపాలనను పర్యవేక్షించాల్సిన అధికారి, కార్యాలయ సమయాల్లోనే ప్లాట్ల కొనుగోలు--అమ్మకాలకు సంబంధించిన బేరసారాల్లో నిమగ్నమవుతున్నారని, విద్యార్థుల సమస్యలు, పరిపాలనా పనులు నిర్లక్ష్యం అవుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**దశాబ్ద కాలంగా ఒకే చోట విధులు - ప్రత్యేక అనుమానాలు**

సాధారణంగా ప్రభుత్వ లేదా ఎయిడెడ్ విద్యాసంస్థల్లో ఉద్యోగులు నిర్దిష్ట కాలానికి బదిలీ కావడం సహజం. అయితే ఈ అధికారి దాదాపు దశాబ్ద కాలంగా ఒకే కళాశాలలో కొనసాగుతున్నారని, దీని వెనుక స్థానిక రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయనే ఆరోపణలు కూడా బహిరంగంగా వినిపిస్తున్నాయి. అలాగే కొన్ని వర్గాల ప్రకారం పోలీస్ శాఖలోని కొందరి అండదండలు కూడా ఉండటం వల్లే ఆయనపై చర్యలు తీసుకోలేకపోతున్నారనే పబ్లిక్ టాక్ ఇప్పుడు మరింత చర్చనీయాంశంగా మారింది. స్థానికంగా "పై స్థాయి (ప్రిన్సి) నుంచి హాయ్-హాయ్ సంబంధాలు ఉన్నాయి కాబట్టే ఎవ్వరూ ప్రశ్నించలేకపోతున్నారు" అనే మాటలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఇవి అన్నీ ప్రస్తుతం ప్రజల్లో జరుగుతున్న చర్చలు మాత్రమే, అధికారికంగా నిర్ధారించబడలేదు.

**రియల్ ఎస్టేట్ వ్యాపారంలో బినామీ పేర్ల వినియోగం ఆరోపణలు**

ఇంకా తీవ్రంగా వినిపిస్తున్న ఆరోపణల ప్రకారం, సదరు అధికారి తన అధికార హోదాను దుర్వినియోగం చేస్తూ నమ్మకస్తుల పేర్లతో నగర పరిసరాల్లోని పలు రియల్ ఎస్టేట్ వెంచర్లలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. వెంచర్ మ్యాపులు, లేఅవుట్లు, ప్లాట్ల ధరలు, అమ్మకాల వ్యూహాలపై కూడా ఆయన నేరుగా పాల్గొంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. కళాశాల కార్యాలయంలో ఉండాల్సిన సమయాన్ని కూడా ఈ వ్యాపార చర్చలకే వినియోగిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.

**విద్యా వ్యవస్థపై ప్రభావం?**

ఈ వ్యవహారాల కారణంగా కళాశాల పరిపాలన పనులు మందగించాయని, విద్యార్థుల సమస్యలు సకాలంలో పరిష్కరించబడటం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఫైళ్లు పెండింగ్‌లో ఉండటం, అధికారిక నిర్ణయాల్లో జాప్యం జరుగుతుండటంతో విద్యా వాతావరణం దెబ్బతింటోందని విద్యార్థి సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

**ఉన్నతాధికారులపై చర్యల డిమాండ్**

ఈ ఆరోపణలపై విద్యాశాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ జరపాలని ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. రాజకీయ--పోలీసు అండదండలపై వస్తున్న పబ్లిక్ చర్చలకు ముగింపు పలికి, నిజానిజాలు బయటకు తేవాలని స్థానికంగా పెద్ద ఎత్తున డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యా సంస్థల పారదర్శకతను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

**సికేఎం కళాశాలపై ప్రత్యేక కథనాలు...**

# ఏపీలో '108' సేవలకు కొత్త రూపు

**ఆంధ్రప్రదేశ్‌లో సమూలంగా మారిన 108 అంబులెన్స్ సేవలు**
**జూన్ 2025 నుంచి మే 2026 వరకు**
**7.78 లక్షల అత్యవసర కేసులకు సేవలు**
**1.13 లక్షల రోడ్డు ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్‌లో చికిత్స**
**లక్షకు పైగా గర్భిణులను ఆసుపత్రులకు సురక్షితంగా తరలింపు**

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్‌లో 108 అంబులెన్స్ సేవలను ప్రభుత్వం సమూలంగా ఆధునికీకరించి, లక్షలాది మందికి అత్యవసర సమయాల్లో ప్రాణదాతగా నిలుపుతోంది. "ప్రాణం కాపాడటంలో ప్రతి సెకను విలువైంది" అనే నినాదంతో పనిచేస్తూ, గత ఏడాది కాలంలోనే దాదాపు 7.78 లక్షల మందికి అత్యవసర సేవలు అందించినట్లు ఆదివారం ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక ప్రకటనలో వెల్లడించింది. భవ్య హెల్త్ కేర్ భాగస్వామ్యంతో సంకీర్ణ ప్రభుత్వం ఈ సేవలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దింది. అధునాతన జీపీఎస్ ట్రాకింగ్, రియల్-టైమ్ ట్రాఫిక్ రూటింగ్, డిజిటల్ పేషెంట్ లాగ్స్ వంటి టెక్నాలజీని జోడించి, ప్రమాదం జరిగిన తర్వాత అత్యంత కీలకమైన 'గోల్డెన్ అవర్'లో బాధితులకు సత్వర చికిత్స అందేలా చర్యలు తీసుకుంది. 2025 జూన్ నుంచి 2026 మే మధ్య కాలంలో 108 బృందాలు మొత్తం 7,78,799 ఎమర్జెన్సీ కాల్స్‌కు స్పందించాయి. ఇందులో 1,13,764 రోడ్డు ప్రమాద బాధితులకు ప్రమాదం జరిగిన చోటే స్థిరమైన చికిత్స అందించారు. అదేవిధంగా, గ్రామీణ ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తూ, 1,05,786 మంది గర్భిణులను సురక్షితంగా ఆసుపత్రులకు తరలించారు. ఇది మాతాశిశు మరణాల రేటును తగ్గించడంలో గణనీయంగా దోహదపడింది. ఇక ఇతర కేసుల వివరాలు చూస్తే, శ్వాసకోశ సమస్యలతో 97,118 మందికి, గుండె సంబంధిత సమస్యలతో 45,951 మందికి, పక్షవాతంతో బాధపడుతున్న 20,278 మందికి తక్షణ వైద్య సహాయం అందించారు. అంబులెన్సులలో అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్ట్ (ఏఎల్ఎస్) సిస్టమ్స్, శిక్షణ పొందిన సిబ్బంది అందుబాటులో ఉండటం వల్ల ఎంతోమంది ప్రాణాలు నిలబడుతున్నాయని ప్రభుత్వం తన ప్రకటనలో వివరించింది.

# రాజరికపు పోకడలో రాజకీయ నాయకులు

మొదటి పేజీ తరువాయి

రాజకీయ పాలన దుర్బలత్వానికి పాల్పడడం సిగ్గుమాలినతనం అన్నారు.దేశంలో పెరిగిపోతున్న ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులు ఆగడాలను కార్యకర్తలేని పరిస్థితులు ఎదురవుతుండడం వల్ల ప్రభుత్వాల దిగజారుడుతరం బయటపడుతుందని పేర్కొన్నారు.కేవలం సంపన్నులకు మాత్రమే గౌరవ మర్యాదలు పెరిగే పరిస్థితులను దేశంలో నెలకొల్పుతున్నారని అలా అక్రమంగా సంపాదించుకున్న సంపాదకులు అంతా ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తుల చలామణి అవుతున్నారని వాళ్ళని పెంచి పోషిస్తున్న రాజకీయ నాయకులు కూడా ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులేనన్న సంగతిని పక్కగా గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.దేశ రాజకీయాల ప్రభావం పేద ప్రజలకు అనుకూలంగా ఉండాల్సింది పోయి రాజకీయ శక్తులలోని ప్రభావాన్ని రాజరికపు పరిపాలనలవైపు నడిపించబడుతుండడం ప్రజాసేవ ఎలా అవుతుందని నిలదీశారు.

**దేశంలో పెరుగుతున్న ప్రజాస్వామ్య విలువలు.**

దేశానికి వెన్నుముక లాంటి యువత ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం కోసం బయటకు వచ్చి పోరాటాలు చేయడం మామూలు విషయం ఏమి కాదన్నారు.అనాది కాలం నుండి దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని వందలాది మంది రాజకీయ నాయకులు సభలలో సమావేశాలలో వాళ్ల వాళ్ల ప్రసంగాలలో ప్రస్తావించిన విషయాలు సోషల్ మీడియాలో వేలకొలది, లక్షల కొలది కలవని వాటికి భిన్నంగా యువతపై పెరుగుతున్న దాడులలో దేశ భవిష్యత్తును ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం కోసం అత్యధికంగా అణిచివేయబడిన యువత అంతా పోరాటాలకు సిద్ధపడుతున్నారని వాటిని ప్రభుత్వాలు జీర్ణించుకోలేకపోవడం మరోరకమైన మోసం అన్నారు.ఏడు పదులు దాటిన వయసు కలిగిన రాజకీయ నాయకులకే దేశంపై ఇంకా ఆధిపత్యం చెలాయించాలనే దురాలోచనలు కలిగి ఉన్నపుడు దేశ భవిష్యత్తును రక్షించుకోవాలనే ఆలోచన యువతలో ఏర్పడడం తప్పేంటి అన్నారు.దేశ రాజకీయాలు సన్మార్గంలో నడిపించబడాలంటే ఉద్యమాలు ఒకటే మార్గమని భావించిన యువత ప్రతి రాష్ట్రంలో ప్రభుత్వాలపై ఎదురు దాడి చేస్తూ ఉద్యమాలు కొనసాగిస్తున్నారని అలాంటి ఉద్యమాలను పరిగణలోనికి తీసుకొని గౌరవిస్తున్న ప్రభుత్వాలు సన్మార్గంలో నడుచుకుంటాయని ఉద్యమాలకు విలువనివ్వని ఉద్యమాలను గౌరవించని ప్రభుత్వాలు రాజరికపు పోకడను కొనసాగించడం కోసం ఉరకలాడుతాయన్న సంగతిని మర్చిపోవద్దన్నారు.దేశ ఆర్థిక వ్యవస్థ ప్రతి రాష్ట్రాన్ని కుదిపేస్తున్న సందర్భంలో ఆయా రాష్ట్రాల్లో నిత్యవసర ధరల విలువలు పై స్థాయికి పెరిగిపోయి ప్రజలపై బలవంతపు భారాలను పెంచుతున్నాయని వీటన్నిటిని ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నిస్తున్న యువతపై కేసులు కడుతున్నారని తీవ్రంగా విమర్శించారు.కారణం లేకుండా కావాలని ప్రజాప్రతినిధులను పరభాష పదజాలాలతో దూషించే వ్యక్తులను శిక్షించడంలో తప్పులేదు గాని ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం కోసం ప్రయత్నం చేస్తున్న యువతను గాని ఉద్యమకారులను గాని పోరాటదారులను గాని ఏ ఇతర మార్గాలలో ప్రభుత్వాలను ప్రశ్నించే వ్యక్తులను గాని అణిచివేయాలనే కుట్రలను ఇకపై పూర్తిగా మానాలని గుర్తు చేశారు.దేశ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ప్రధాన హక్కులలో బాగంగ ప్రజాస్వామ్య విలువలతో ప్రశ్నించడం సబబేనని అని ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఎంత పెద్ద నాయకుడైన ప్రశ్నించే శక్తి, ప్రశ్నించే హక్కు, తిరుగుబాటు పోరాటం చేసే మార్గదర్శకాలను ఎంచుకోవడంలో ఎలాంటి పొరపచ్చు లేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ప్రజాస్వామ్య విలువలకు అత్యంత దూరంగా రాజకీయ పదవుల్లో కొనసాగుతున్న ప్రజాప్రతినిధులను రాజకీయ నాయకులను వెంటాడి వెంటాడి ప్రజాసేవ చేయించుకోవడం ప్రజల హక్కుగా భావించాలన్నారు అదే సందర్భంలో అలాంటి నాయకులకు ప్రజాస్వామ్య విలువలు ఏమిటో ఉద్యమ పోరాటాలతోనే తెలియజేయాలని రాజకీయ అధికార పదవులను అడ్డం పెట్టుకొని ప్రజలపై ప్రత్యక్ష పరోక్ష అక్కసును వెళ్లగక్కే నాయకులను ఎవర్ని వదిలిపెట్టకుండా వాళ్ళ రాజకీయ విలువలను ప్రజలకు తెలిసే విధంగా నిలదీయాలని పిలుపునిచ్చారు.

**అధికార ఆదిపత్యం కోసమే ఆరాటమా..**

దేశంలో వేల రకాల సమస్యలు పేరుకుపోతుండగా దేశాన్ని వెలుగులోనుండి చీకటిమయంలోనికి నెట్టివేస్తున్న నాయకులందరూ ఆధిపత్యం కోసం మాత్రమే రాజకీయాల్లో కొనసాగుతున్నట్లుగా స్పష్టంగా వెల్లడవుతుందన్నారు.ప్రస్తుతం దేశంలో కొన్ని రాష్ట్రాలు దినస్థితిలో ఉన్నాయని ప్రభుత్వాల పాలన నిరంకుశత్వాన్ని బలపరుస్తుందని అందులో భాగంగానే రాజకీయ ఆధిపత్యం కొనసాగించడం కోసం ప్రధాన ఆయుధంగా ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని ప్రస్ఫుటంగా తెలుస్తుందన్నారు.మరికొన్ని రాష్ట్రాలలో ప్రజలు నిత్యవసరాలలో భాగంగా ఆహార పదార్థాలను మంచినీటి సౌకర్యాలను కోల్పోయే లోతైన దీనస్థితికి చేరిపోయారని వాళ్లను పట్టించుకోవడంలో ప్రభుత్వాలే కాదు ప్రభుత్వ అధికారులు కూడా ఏమాత్రం చేయూతనివ్వలేకపోతున్నారని దుర్మార్గమైన గడ్డుకాలాలను ప్రజల వైపు నెట్టివేస్తున్న రాజకీయ నాయకులు ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ ఆదిపత్య పోరు కోసం ఆరటపడుతున్నారని తీవ్రంగా విమర్శించారు.నిజమైన విషయాలను వెల్లడించాల్సి వచ్చినప్పుడు ఆధిపత్యం పోరనేది ప్రజాసేవలో ఉండాలి గాని,ప్రజలను బాగుపరిచే పద్ధతిలో ఉండాలి గాని రాజకీయ నాయకుల మధ్య రాజకీయ వర్గాల మధ్య చిచ్చులు రాజేష్కోని ప్రజాసేవను రాజకీయ ఆధిపత్యానికి వాడుకోవడం పచ్చి మూర్ఖత్వమన్నారు.చివరకు దేశ పరిస్థితి ప్రజల నిత్యవసరాలపై పన్నులు కట్టే దుర్మార్గమైన ఆధిపత్య రాజకీయాల్లోనికి నెట్టివేయబడుతుందని ప్రభుత్వాలే వాటిని పెంచి పోషిస్తూ ప్రజలను ఆగం చేస్తున్నారని నిలదీశారు.చివరకు ప్రజలు తినే ఆహారంపై ప్రజలు తాగే మంచినీటిపై కూడా జీఎస్టీ పన్నులు వసూలు చేసే పరిస్థితికి దేశ పరిస్థితి దిగజారి పోతుందేమోనని రాజకీయ వర్గాల ఆధిపత్య పోరు తెలియజేస్తుందన్నారు.ప్రజలకు మంచి చేయాలని ఆలోచన లేని ప్రతి రాజకీయ నాయకుడు ప్రజాక్షేత్రంలో రాజకీయ దుర్బలత్వాన్ని అట్టిపెట్టుకొని జీవిస్తున్నారని అలాంటి నాయకుల మనస్తత్వం దిగజారిన బతుకు లాంటిదని గుర్తు చేశారు.ప్రజల విశ్వాసాన్ని ప్రజల నమ్మకాన్ని బలపరచలేని నాయకులు మాత్రమే రాజకీయ ఆధిపత్యం కోసం రాజకీయ జీవితంలో అణిచివేత మార్గాలను ఎంచుకుంటారని, ప్రజాసేవను నిరంతరం కొనసాగిస్తూ ప్రజల అభివృద్ధి కొరకు నిక్కార్సుగా పనిచేసే నాయకుడు దేనికి భయపడడని ఎవరిపై కేసులు కట్టడని గుర్తు చేస్తూ రాజకీయ వర్గాల మధ్య రాజకీయ పార్టీల మధ్య రాజకీయ నాయకుల మధ్య జరిగే రాజకీయ ఆధిపత్యం పోరులో నలిగిపోతున్నది మాత్రం ముమ్మాటికి అణగారిన వర్గాలైన పేద ప్రజలేనన్న సంగతిని ప్రతి రాజకీయ నాయకుడు గుర్తు పెట్టుకోవాలి అన్నారు.

# కచరా రాతలలో కసాయి మోజు

**ఎంగిలి ఇస్తారకులు ఏరుకునేటోడి పని అని అనుమానం**
**తన వెనుక ఉన్న షాడో రాజకీయ నాయకుడు ఎవరు**
**ఎమ్మెల్యే అల్లుని సేవలు దగ్గరుండి చూస్తే తెలుస్తుంది**
**నగరంలో అసలు పంచాయితీ దారులు ఎవరు ?**
**భూకబ్జాదారులను ,పసిగట్టలేని కసాయి రాతలు రాయిస్తుంది ఎవరు?**
**ప్రజల మేలు కొరకు పైస ఖర్చు పెట్టనివాళ్ళు మాట్లాడుతున్నారు**
**పేద ప్రజల ఆరోగ్యలకు, పేద విద్యార్థుల చదువులకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే అల్లుడు వివిఆర్**
**అతి త్వరలో బయటకు రాబోతున్న కచరా గాని దందా**

**హన్మకొండ జై భీమ్ న్యూస్:-**

వరంగల్ మహానగరంలో పేరుమోసిన హన్మకొండ వెస్ట్ నియోజకవర్గంకు ఒక ప్రత్యేకత ఉంది గత దశాబ్ద కాలంగా ఎన్నో సమస్యలతో పేరుకుపోయి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలోకి నడిపిస్తున్న వారి పైన అక్కసును వెళ్లగక్కడం సరితూగలేకపోయింది. రాజకీయాలు అన్నాక కొందరు తిట్టుకోవడం కొందరురాజకీయ నాయకులు చేసే పనులను వ్యతిరేకించడం జరుగుతుంది. అయినప్పటికీ ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ప్రజల కోసం నిలబడి పనిచేసే వ్యక్తులతో పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అల్లుడు వివిఆర్ ప్రజాసేవకు దాసోహం అయినట్లు తన జీవితాన్ని పణంగా పెట్టుకోని పనిచేస్తూ ఉన్నాడు వరంగల్ వెస్ట్ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులలో వివిఆర్ క్రియాశీలకంగా తన పాత్రను పోషిస్తూ ఎక్కువగా పేద ప్రజల పైన దృష్టి పెట్టడం అనేది చెప్పుకోవలసిన విషయం. పేద ప్రజలు అనారోగ్యంగా ఉన్నప్పుడు హాస్పిటల్స్ కు ఫోన్ చేసి డాక్టర్లతో మాట్లాడడం వారికి కావాల్సిన ప్రతిదీ కూడా సమకూర్చడం పేద ప్రజల మౌలిక వసతుల విషయంలో కానీ పేద విద్యార్థుల చదువుల విషయంలో కానీ అన్ని తానై చూసుకుంటున్న ఒక మంచి యువలీడర్గా తాను భవిష్యత్తులో ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాలలో ఎక్కడ క్రియాలశీలకంగా మారిపోతాడేమోననే భయముతో ఈ రాతలు రాయిస్తున్నారని హన్మకొండ ప్రజలు మనస్థాపానికి గురవుతున్నారు.విమర్శలకు తావు ఇవ్వకుండా తన రాజకీయ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని గత నాలుగు దశాబ్దాలుగా సుదీర్ఘకాలం రాజకీయంలో ఉన్న తన మామ గత రెండున్నర సంవత్సరాలుగా ఎమ్మెల్యే అయినా కూడా ఎలాంటి అహంభావం ఏమాత్రం లేకుండా అమెరికా,ఆస్ట్రేలియాలో ఉన్నతమైన ఉద్యోగాల్ని వదిలి హన్మకొండ ప్రజలకు సేవ చేయడమే తన పరమావధిగా భావిస్తూ ప్రజలతో మమేకమై ప్రజలకు కల్గిన కష్టనష్టాలను తెలుసుకుంటూ సహాయ సహకారాలు అందిస్తున్న వివిఆర్ కష్టాన్ని చూసి తట్టుకోలేని కసాయి పరులు ఎమ్మెల్యే అల్లుడి కీర్తి ప్రతిష్టలు తగ్గించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. వాళ్ల అవసరాలకు వాళ్ల ఇష్ట ఇష్టాలకు అనుగుణంగా నడవడం లేదనేది బలవంతంగా అతడిపై విమర్శలు చేయిస్తున్నారు నగరంలో దారి తప్పుతున్న వేల మంది విద్యార్థులకు అవగాహన సమావేశ సదస్సులు కల్పిస్తూ పోలీస్ అండ్ రెవెన్యూ ఉన్నత అధికారులతో నగరంలోని డ్రగ్స్ కు బానిసలైన విద్యార్థులతో చాలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అలాగే జాబ్ మేళాలు నిర్వహిస్తూ ప్రైవేటు సంస్థలలో అనేకమంది హన్మకొండ నియోజకవర్గ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తూ ఎంతో కష్టపడి అనేక కంపెనీలలో ఉద్యోగాలు ఇప్పిస్తూ జాబ్ మేళాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుత వేసవి కాలంలో హనుమకొండ నియోజకవర్గం ప్రజలు మంచినీటి సౌకర్యం కొరకు ఎంతో వేదన పడుతున్న సందర్భాల్లో నియోజకవర్గంలోని ప్రతి డివిజన్లో రెండేసి చొప్పున చలివేంద్రాలతో పాటు మంచినీటి సౌకర్య కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయాణదారులకు ప్రజలకు మంచినీటి సౌకర్యాన్ని అందించి గొప్ప ఉదారతను చాటుకున్నారు.కేయూలో ఉన్న ఒక అధ్యాపకుడు దీని వెనుక ఉండి నడిపిస్తున్నాడు అనేది జగమెరిగిన సత్యం తన కాల్డాట ఆధారాన్ని తను పేపర్లో ఎంతకాలం నుండి ఉంటున్నాడో ఆధారాలన్నీ బయటపెట్టి తన అవినీతి దందానుబట్టి అంచనా వేయవచ్చు. జర్నలిజం అనేది విలువలతో కూడుకున్నదని దానిని స్వార్థపరుల కోసం కచారా రాతలు రాయడం సరైనది కాదని నియోజకవర్గ ప్రజల హెచ్చరిస్తున్నారు. ఒకవేళ వివిఆర్ ప్రజా వ్యతిరేక పనులు చేసినట్లు భావిస్తే ఆధారాలు సమీకరించుకొని అతనిపైన వార్తలు రాయడానికి జర్నలిస్టుగా ప్రతి ఒక్కరికి 100 శాతం ఛాన్స్ ఉంటుంది కానీ అభివృద్ధిలో క్రియాశీలకంగా ఉంటున్న ఎమ్మెల్యే అల్లుడుపైని టార్గెట్ చేస్తూ మేము ఇలాగే వార్తలు రాస్తామంటే ఆర్ఐ దగ్గర ఈ మధ్యకాలంలో తీసుకున్న లక్ష రూపాయలను కక్కించాల్సి వస్తుందని మరిచిపోవద్దని యువత హెచ్చరిస్తున్నారు. కేయూ లో ఉద్యోగిగా ఉంటూ మొన్న ఎమ్మెల్యే పై నేడు ఎమ్మెల్యే అల్లుడు పై ఇలాంటి కచరారాతలకు ఎగబడుతూ విర్రవీగుతున్న ఇస్తరాకుల చెంచా గాని బతికేంటో అతి త్వరలో తేలబోతుంది. మనుషులకు అహంకారం ఏ విధంగాఉన్న సత్య దూరమైన అంశాలను పదేపదే ప్రస్తావిస్తూ సమాజంలో చెడు మార్గాలను ప్రభావిత మార్గాలుగా శిలామణిలో కొనసాగిస్తామని భావిస్తే కాలం చాలా బలమైనదని విలువైనదని అది తిప్పి కొట్టాల్సి వచ్చినప్పుడు ఎవరి పరిస్థితి ఏందో కాలమే సమాధానం చెబుతుందని హన్మకొండ యువత హెచ్చరిస్తున్నారు.కేయూ బ్రోకర్ గాని వినూత్న గారడి కథలు నగర ప్రజలు పసిగట్టాలని హన్మకొండ యువత కోరుతున్నారు. కేయూలో ఒక బ్రోకర్ చెప్పిన దానిని హాట్ స్పాట్గా రాయించడం అనేది సిగ్గుచేటు రానున్న దినాలలో హన్మకొండ నగరంలో కాంగ్రెస్ పార్టీలో పేద ప్రజల కోసం క్లాస్ తో పాటు మాస్ లీడర్ గా ఎదుగుతున్న వివిఆర్ పైన ఈ కచారా రాతలు రాసే ప్రతి ఒక్కరిని హన్మకొండకు చెందిన అన్ని వర్గాల యువత దగ్గరగా పసిగడుతూ చూస్తున్నారని, దానితోపాటు ప్రజలు కూడా ప్రతి ఒక్కరి పనులను చూస్తున్నారని ఈ కచరా రాతల సంబంధికుడైన ఆ షాడో వ్యక్తి ఎవరో అతి త్వరలో పూర్తి ఆధారాలతో మీ ముందుకు రాబోతుంది జై భీమ్ న్యూస్.

## మృతురాలి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జగత్ రెడ్డి ఆర్థిక సాయం

**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని గుండాల గ్రామానికి చెందిన సత్తునూరి కిష్టమ్మ అనారోగ్యంతో మరణించారు. ఈ వార్త తెలుసుకున్న గ్రామ పెద్దలు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డి. జగత్ రెడ్డి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ. 5,000/- ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళు లర్పించారు.




# వ్యభిచారం,డ్రగ్స్ దందాపై భారీ ఆపరేషన్

**స్పా సెంటర్లలో పోలీసుల దాడులు, అక్రమాల గుట్టురట్టు నిర్వాహకులు,దళారుల అరెస్టులు,భవన యజమానులకూ హెచ్చరికలు**

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

హైదరాబాద్ మహానగరంలో స్పా సెంటర్ల ముసుగులో సాగుతున్న అక్రమ కార్యకలాపాలపై పోలీసులు మరోసారి ఉక్కుపాదం మోపారు.మల్కాజగిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ప్రత్యేక ఆపరేషన్‌లో సుమారు 500 మందికి పైగా పోలీసులు ఒకేసారి రంగంలోకి దిగి మల్కాజగిరి,దిల్‌సుఖ్‌నగర్, ఎల్‌బీనగర్,తార్నాక, ఈసీఐఎల్,హబ్సిగూడ తదితర ప్రాంతాల్లోని 113 స్పా,మసాజ్ సెంటర్లలో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. స్పా సెంటర్ల ముసుగులో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న వ్యభిచారం, మాదకద్రవ్యాల వినియోగం సహా ఇతర అసాంఘిక కార్యకలాపాలను పోలీసులు వెలికితీశారు. నిబంధనలను ఉల్లంఘించిన కేంద్రాలపై ఇప్పటివరకు 40కి పైగా కేసులు నమోదు చేయగా, నిర్వాహకులు, దళారులు సహా 50 మందికి పైగా వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. అలాగే ఈ దాడుల్లో దాదాపు 100 మంది మహిళలను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా స్పా సెంటర్లకు భవనాలను అద్దెకు ఇచ్చిన యజమానులపై కూడా పోలీసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భవనాల్లో ఎలాంటి కార్యకలాపాలు జరుగుతున్నాయో తెలుసుకోవాల్సిన బాధ్యత యజమానులపై కూడా ఉంటుందని స్పష్టం చేశారు. అక్రమ కార్యకలాపాల గురించి తెలిసినా పోలీసులకు సమాచారం ఇవ్వకుండా దాచిపెడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో కూడా ఇదే తరహాలో స్పా సెంటర్లపై భారీ స్థాయిలో దాడులు జరిగినప్పటికీ, కొందరు నిర్వాహకులు ప్రాంతాలు, షాపులు మార్చుకుంటూ అక్రమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి మరోసారి విస్తృత స్థాయిలో తనిఖీలు చేపట్టారు. నగరంలో ఎక్కడైనా స్పా లేదా మసాజ్ సెంటర్ల ముసుగులో అక్రమ కార్యకలాపాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని, భవిష్యత్తులో కూడా ఇలాంటి దాడులు నిరంతరం





కొనసాగుతాయని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. హైదరాబాద్‌తో పాటు ట్విన్ సిటీస్ పరిధిలోని అన్ని అనుమానాస్పద కేంద్రాలపై పోలీసుల నిఘా మరింత కట్టుదిట్టం కానుంది.



# 50 ఏళ్లుగా సాగు చేస్తున్న మొక్కఖాస్తు భూములను కాపాడాలి

**కమలాపూర్ రైతుల ఆవేదన - జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం**

**హన్మకొండ, 7 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన పలువురు పేద దళిత రైతులు తాము గత 50 సంవత్సరాలుగా సాగు చేస్తున్న మొక్కఖాస్తు భూములను రక్షించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. దశాబ్దాలుగా సాగు చేస్తున్న భూములపై తమ హక్కులను పరిరక్షించి, జీవనాధారాన్ని కాపాడాలని వేడుకున్నారు. రైతులు తెలిపిన వివరాల ప్రకారం, ప్రభుత్వ ఆధ్వర్యంలో గతంలో తమకు సాగు నిమిత్తం భూములు కేటాయించబడ్డాయని, అప్పటి నుంచి నిరంతరం ఆ భూములను సాగు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు. భూముల్లో బావులు తవ్వించి, చెట్లు పెంచి, పండ్ల తోటలను అభివృద్ధి చేసుకుని వరి తదితర పంటలను పండిస్తూ కుటుంబాలను పోషిస్తున్నామని పేర్కొన్నారు. వినతిపత్రంపై సంతకం చేసిన రైతులలో పుల్ల మహేందర్, పుల్ల రాజు, పుల్ల అయిలయ్య, పుల్ల సారయ్య, బీడి ఒక్కయ్య, పుల్ల రవీందర్, చెన్ను వీరస్వామి తదితరులు ఉన్నారు. తాము పేద దళిత కుటుంబాలకు చెందిన వారమని, ఈ భూములు తప్ప తమకు మరే ఇతర ఆస్తి లేదని తెలిపారు. అయితే ఇటీవల తమకు సంబంధం లేని వ్యక్తుల పేర్లపై ఈ భూములను నమోదు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని రైతులు ఆరోపించారు. భూములతో ఎలాంటి సంబంధం లేని వ్యక్తులకు అధికారులు నోటీసులు జారీ చేయడం, రెవెన్యూ రికార్డుల్లో మార్పులు చేయడానికి యత్నించడం వల్ల తాము తీవ్ర ఆందోళనకు గురవుతున్నామని చెప్పారు. ఈ పరిణామాల కారణంగా ఆర్థికంగా, మానసికంగా తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పంటల సాగుపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న తమ కుటుంబాలు భూములు కోల్పోతే రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని రైతులు పేర్కొన్నారు. గత ఐదు దశాబ్దాలుగా సాగు చేస్తున్న భూములపై సమగ్ర విచారణ నిర్వహించి, వాస్తవ పరిస్థితులను పరిశీలించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. మొఖా ఖాస్తు భూములపై ఇతరుల హక్కుల దావాలను నిలువరించి, నిజమైన సాగుదారులైన తమకు రక్షణ కల్పించాలని, భూములపై పట్టాలు మంజూరు చేసే దిశగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. తమ కుటుంబాల భవిష్యత్తు ఈ భూములపైనే ఆధారపడి ఉందని, జిల్లా యంత్రాంగం తక్షణమే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, మా తల్లిదండ్రులు, మేము దశాబ్దాలుగా ఈ భూములను సాగు చేస్తున్నాం. చెట్లు పెంచాం, బావులు తవ్వించాం, పంటలు పండించాం. ఇప్పుడు భూములు కోల్పోతే మా కుటుంబాలు జీవనాధారం కోల్పోతాయి. అధికారులు మానవతా దృక్పథంతో మా సమస్యను పరిశీలించి న్యాయం చేయాలి అని విజ్ఞప్తి చేశారు.



# పూర్వ విద్యార్థులు విశ్వవిద్యాలయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి




**రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం**

**హన్మకొండ, 7 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం ఎంబీఏ 2011--2013 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం కామర్స్ కళాశాల సెమినార్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల విజయాలు విశ్వవిద్యాలయ ప్రతిష్ఠను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత ఇనుమడింపజేస్తున్నాయని అన్నారు. వివిధ రంగాల్లో వారు సాధిస్తున్న విజయాలు ప్రస్తుత విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధి కార్యక్రమాల్లో పూర్వ విద్యార్థులు చురుకుగా భాగస్వాములు కావడంతో పాటు తమ జూనియర్ విద్యార్థులకు మార్గదర్శకులుగా వ్యవహరించాలని సూచించారు. కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య నరసింహాచారి మాట్లాడుతూ, కాకతీయ విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా వివిధ బ్యాచ్‌ల పూర్వ విద్యార్థుల సమ్మేళనాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కామర్స్ కళాశాలకు చెందిన పూర్వ విద్యార్థులు దేశ, విదేశాల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ విశ్వవిద్యాలయానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కృష్ణమాచారి, ఆచార్య సక్రియ, ఆచార్య రాజేశం, డాక్టర్ ఫణీంద్ర, డాక్టర్ ప్రగతి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు. ఎంబీఏ 2011--2013 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సంతోష్, మామిడి రాజేష్, శ్రీను, సురేష్ పచ్చిమట్ల, వేణు కె. గురురాజు తదితరులు హాజరై తమ విద్యార్థి దశలోని మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు అధ్యాపకులు, సహచర విద్యార్థులతో ఆత్మీయంగా మమేకమై పాత అనుబంధాలను పునరుద్ధరించుకున్నారు. విశ్వవిద్యాలయం, కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా తెలిపారు. సమ్మేళనం స్నేహపూర్వక వాతావరణంలో ముగిసింది.

## జన్మదిన వేళ తాండూరు ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజలు చేసిన పైలెట్ రోహిత్ రెడ్డి దంపతులు

**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

ఆదివారం తాండూర్ మాజీ ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా మణికొండ నివాసంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పైలెట్ రోహిత్ రెడ్డి దంపతులు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య సతీమణి ఆర్తి రెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి శివారాధన, విశేష హోమాలు నిర్వహించి భగవంతుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా తాండూరు నియోజకవర్గ ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ప్రాంత సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు నెలకొనాలని ఆకాంక్షించారు.



# సోషల్ మీడియాలో రాజకీయ విమర్శలు నేరం కాదు:తెలంగాణ హైకోర్టు తీర్పు!

**ప్రజాస్వామ్యంలో పౌరుల గొంతుకకు పట్టం కడుతూ తెలంగాణ హైకోర్టు ఒక చారిత్రాత్మక తీర్పును వెలువరించింది.**




**ఢిల్లీ : జూన్ 7 2026(జై భీమ్ న్యూస్)**

ప్రభుత్వంపై లేదా రాజకీయ నాయకులపై సోషల్ మీడియాలో విమర్శలు చేసినంత మాత్రాన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం రాజ్యాంగ విరుద్ధమని న్యాయస్థానం స్పష్టం చేసింది. ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని విమర్శిస్తూ 'ఎక్స్' (ట్విట్టర్)లో పోస్టులు పెట్టారన్న కారణంతో ఒక రాజకీయ కార్యకర్తపై పోలీసులు మూడు వేర్వేరు స్టేషన్లలో కేసులు నమోదు చేశారు. ఈ కేసులను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ ఎన్. తుకారాంజీ ధర్మాసనం ఆ కేసులను కొట్టివేస్తూ పోలీసులకు కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం చేసే పనులను విమర్శించే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుంది. అది రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 19(1)(ఛ) (భావప్రకటనా స్వేచ్ఛ) పరిధిలోకి వస్తుంది. విమర్శనాత్మక పోస్టులు కనిపించగానే యాంత్రికంగా ( యాంత్రికంగా ) కేసులు నమోదు చేయకూడదు. ఆ పోస్టులు కాస్త ఘాటుగా లేదా అసభ్యకరంగా ఉన్నంత మాత్రాన అవి క్రిమినల్ నేరాలు అయిపోవు. గతంలో 'శ్రేయా సింఘాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసులో సుప్రీంకోర్టు చెప్పినట్లుగానే.. కేవలం ఇబ్బందికరంగా ఉన్నాయన్న సాకుతో సోషల్ మీడియా పోస్టులపై కేసులు పెట్టడం చెల్లదు. ఈ తీర్పు ద్వారా స్పష్టమవుతున్నదేమిటంటే.. మీ అభిప్రాయాలను నిర్భయంగా చెప్పవచ్చు. అయితే, ఆ విమర్శలు కేవలం అభిప్రాయ వ్యక్తీకరణకు పరిమితం కావాలి తప్ప, అవి ప్రత్యక్షంగా హింసను ప్రేరేపించేవిగా లేదా దేశ భద్రతకు ముప్పు కలిగించేవిగా ఉండకూడదు. అధికారంలో ఉన్న వారు విమర్శలను స్వీకరించాలే తప్ప, చట్టాన్ని అడ్డుపెట్టుకొని గొంతు నొక్కే ప్రయత్నం చేయకూడదని హైకోర్టు తీర్పు మరోసారి గుర్తుచేసింది.

# వరంగల్ కలెక్టర్ కార్యాలయం సమీపంలో గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం లభ్యం



**సుబేదారి, 7 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న రోడ్డులోని డివైడర్‌పై ఆదివారం గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం లభ్యమైన ఘటన కలకలం రేపింది. సుబేదారి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రంజిత్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ రోజు ఉదయం కలెక్టర్ కార్యాలయం సమీపంలోని డివైడర్‌పై ఓ వ్యక్తి మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి స్వాధీనం చేసుకున్నారు. మృతుడి వయస్సు సుమారు 65 నుంచి 70 సంవత్సరాల మధ్య ఉండవచ్చని, ఎత్తు సుమారు 5 అడుగుల 6 అంగుళాలు ఉన్నట్లు గుర్తించారు. ఆయన చామనచాయ రంగుతో పాటు ముఖంపై తెల్లని మీసాలు, తెల్లని గడ్డం ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడు తెల్లని ఫుల్ బనియన్, చెక్ డిజైన్ కలిగిన తువ్వాలు (గుడ్డ), గోధుమ రంగు డ్రాయర్ ధరించి ఉన్నట్లు గుర్తించారు. మృతుడి వివరాలు ఇంకా తెలియరాలేదని, ఆయన గుర్తింపు కోసం పోలీసులు విచారణ చేపట్టినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, చట్టపరమైన చర్యలు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు. మృతుడిని గుర్తించగల వ్యక్తులు లేదా బంధువులు సుబేదారి పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు కోరారు.

# జూన్ 22 నుంచి హైడ్రా ప్రజావాణి ప్రారంభం

**హైడ్రాబాద్, 7 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

హైదరాబాద్ నగర ప్రజలకు హైడ్రా కీలక ప్రకటన చేసింది. ఈ నెల 8, 15 తేదీల్లో నిర్వహించాల్సిన హైడ్రా ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపిన వివరాల ప్రకారం, ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు మే 11 నుంచి వరుసగా నాలుగు సోమవారాలు కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. అయితే ఇంకా పరిష్కరించాల్సిన ఫిర్యాదులు గణనీయంగా ఉండటంతో ఈ విరామాన్ని మరో రెండు వారాలు పొడిగించినట్లు తెలిపారు. దీంతో జూన్ 8, 15 తేదీల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడదని స్పష్టం చేశారు. కాగా, జూన్ 22వ తేదీ నుంచి హైడ్రా ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందని వెల్లడించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి అనవసరంగా కార్యాలయాలకు రావద్దని అధికారులు సూచించారు. ఇప్పటికే అందిన ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపడుతున్నట్లు హైడ్రా అధికారులు తెలిపారు.



# వంగరలో పీవీ విజ్ఞాన వేదిక పనుల పరిశీలన





## అభివృద్ధి పనులను సందర్శించిన కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**హన్మకొండ, 7 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

భారత రత్న, దివంగత మాజీ ప్రధానమంత్రి పాములపర్తి వెంకట నరసింహారావు స్వగ్రామమైన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలో నిర్మాణంలో ఉన్న ప్రతిష్టాత్మక "పీవీ విజ్ఞాన వేదిక" (పీవీ జ్ఞాన కేంద్రం) అభివృద్ధి పనులను కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆదివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. పీవీ నరసింహారావు గారి సేవలను భావితరాలకు చేరవేయడంతో పాటు ఆయన కీర్తి ప్రతిష్టలను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పే విధంగా ఈ కేంద్రాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే వంగర గ్రామాన్ని రాష్ట్రంలోనే ఒక ప్రముఖ విద్యా, సాంస్కృతిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన వివరించారు. పీవీ విజ్ఞాన వేదిక పూర్తయిన అనంతరం దేశ విదేశాల నుంచి సందర్శకులు, విద్యార్థులు, పరిశోధకులు ఇక్కడికి వచ్చే అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. వంగర పర్యటనలో భాగంగా కుడా చైర్మన్ నిర్మాణంలో ఉన్న వివిధ విభాగాలను పరిశీలించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి సదస్సులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న భారీ ఆడిటోరియం, సెమినార్ హాళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. పీవీ నరసింహారావు జీవిత విశేషాలు, రాజకీయ ప్రస్థానం, దేశాభివృద్ధికి ఆయన చేసిన సేవలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేస్తున్న ఫోటో గ్యాలరీ పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సందర్శకులకు మానసిక ప్రశాంతతను అందించే ధ్యాన కేంద్రాన్ని పరిశీలించడంతో పాటు, గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించేందుకు ఏర్పాటు చేస్తున్న సైన్స్ మ్యూజియం పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీర్లు, కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి సోమవారం ప్రజావాణి

**వినతిపత్రాలతో హాజరుకావాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచన**

**వరంగల్, 7 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**



జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ సోమవారం కూడా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. అలాగే రెవెన్యూ పరిధిలో డివిజన్ స్థాయిలో కూడా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి సంబంధించిన వినతిపత్రాలతో ప్రజావాణి కార్యక్రమానికి హాజరై సంబంధిత అధికారులకు పూర్తి వివరాలు అందజేయవచ్చని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి దరఖాస్తును ప్రత్యేకంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రజావాణి ద్వారా అందిన ఫిర్యాదులు, వినతులను సంబంధిత శాఖలకు పంపించి, వాటి పరిష్కార ప్రక్రియను పర్యవేక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని కలెక్టర్ తెలిపారు. కావున ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన పూర్తి వివరాలు, అవసరమైన పత్రాలతో ప్రజావాణికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కోరారు.

# సమాజంలో ఇలాంటి సైకోలు కూడా ఉంటారు

**మార్చురీలో భద్రపరిచే మహిళా మృతదేహాల దుస్తులు తొలగించి వారి ఫొటోలను చిత్రీకరిస్తూ పట్టుబడిన మునీర్ అహ్మద్.**





**కర్ణాటక జూన్ 7 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

కర్ణాటక రాష్ట్రంలోని బీదర్‌లో ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆసుపత్రి మార్చురీలో అటెండెంట్‌గా మునీర్ అహ్మద్ చాలా కాలంగా పని చేస్తున్నాడు. పోస్ట్‌మార్టం సమయంలో ఎలాంటి చట్టపరమైన అనుమతి, అవసరం లేకుండానే మహిళల మృతదేహాలపై ఉన్న దుస్తులు తొలగించి నగ్న ఫొటోలను తీసేవాడు. దీనిని గమనించిన ఓ డాక్టర్ అతడి మొబైల్ ఫోన్‌ను పరిశీలించగా ఇలాంటి పలు ఫొటోలు కనిపించాయి. ఇది తెలుసుకుని డాక్టర్లు, వైద్య సిబ్బంది షాక్‌కు గురయ్యారు. డాక్టర్ల ఫిర్యాదుతో మునీర్ అహ్మద్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు నిందితుడిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. చనిపోయిన మహిళలను కూడా వదలని ఇలాంటి సైకోలను కఠినంగా శిక్షించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం సందర్భంగా శిక్షణ కార్యక్రమం

**వరంగల్, 7 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**






ప్రపంచ ఆహార భద్రత దినోత్సవాన్ని పురస్కరించుకొని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, హోటల్ మరియు రెస్టారెంట్లలో పనిచేస్తున్న కుక్స్, చెఫ్‌లకు ఆహార భద్రతపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం శనివారం వరంగల్‌లోని హోటల్ రత్నలో నిర్వహించారు. ఈ ఏడాది ప్రపంచ ఆహార భద్రత దినోత్సవ నినాదం లి"భారం నుండి పరిష్కారాల వరకు -- ప్రతి చోట సురక్షితమైన ఆహారం"లిగా కొనసాగుతోంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) వై.వి. గణేష్ మాట్లాడుతూ, సురక్షితమైన ఆహారమే ఆరోగ్యకరమైన జీవితానికి పునాది అని అన్నారు. అంగన్‌వాడీ పిల్లలు, ప్రజలకు అందించే ఆహారంలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంధ్యారాణి మాట్లాడుతూ, "ఆహారమే ఔషధం" అనే సూత్రాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని చెప్పారు. సరైన, సురక్షితమైన ఆహారం తీసుకోవడం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఆహార పదార్థాలను వండడం, వడ్డించడం, నిల్వ చేయడంలో శాస్త్రీయ పద్ధతులు పాటించాలని, ముడి పదార్థాలను తగిన ప్రదేశాల్లో భద్రపరచాలని సూచించారు. హోటల్, రెస్టారెంట్ యాజమాన్యాలు నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందించి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని కోరారు. అలాగే అంగన్‌వాడీ సిబ్బంది, హోటళ్లలో పనిచేసే వంట సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజామణి, ఖీూూరాజ ట్రైనర్ నవీన్, గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్. కృష్ణమూర్తి, ఆహార భద్రత అధికారి సీహెచ్. మౌనిక తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆహార భద్రత, పరిశుభ్రత ప్రమాణాలు, సురక్షిత ఆహార నిర్వహణపై అవగాహన కల్పించారు.

# కొమురవెల్లిలో విజయ సంకల్ప యాత్ర పోస్టర్ల ఆవిష్కరణ

**జనగామ, 7 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

ఈ నెల 29న నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప యాత్రకు సంబంధించిన పోస్టర్లను ఆదివారం కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి పుణ్యక్షేత్రంలో తెలంగాణ మహిళా ఉద్యమకారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో చేపడుతున్న విజయ సంకల్ప యాత్ర ఆదిలాబాద్ నుంచి జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్ జోగులాంబ అమ్మవారి పుణ్యక్షేత్రం వరకు కొనసాగనున్నట్లు తెలిపారు. 101 కార్లతో నిర్వహించే ఈ యాత్ర ద్వారా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని చాటనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు, మహిళలు, యువత ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఘర్షకుర్తి ఉమారాణి, బాలమణి, కోమల, కవిత తదితర మహిళా ఉద్యమకారులు పాల్గొన్నారు.




# ఆటో కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి: దాస్యం వినయ్ భాస్కర్

**హన్మకొండ, 7 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**









కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ డిమాండ్ చేశారు. ఆదివారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచీకరణ ప్రభావంతో సంఘటిత, అసంఘటిత కార్మికుల జీవితాలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆటో కార్మికులకు అండగా నిలిచారని, రూ.77 కోట్ల పన్ను బకాయిలను మాఫీ చేయడంతో పాటు రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించారని గుర్తు చేశారు. ఆటో అడ్డాల ఏర్పాటు చేసి, ట్రాఫిక్ పోలీసుల వేధింపులు లేకుండా చర్యలు తీసుకున్నారని తెలిపారు. అయితే 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆటో కార్మికులకు అనేక హామీలు ఇచ్చినప్పటికీ వాటిని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించినా ఇప్పటి వరకు అమలు కాలేదన్నారు. అలాగే ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పి ఆ హామీని కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో ఆటో కార్మికులతో కలిసి ప్రయాణాలు చేసి, వారితో భోజనం చేసినప్పటికీ తెలంగాణలో వారికి ఇచ్చిన హామీలను అమలు చేయడం మరిచిపోయారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం, రాహుల్ గాంధీ తెలంగాణ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య ఆటో కార్మిక పరస్పర సహకార సంఘం వార్షికోత్సవాన్ని పూర్తిచేసుకున్న సందర్భంగా సంఘ సభ్యులకు తన వ్యక్తిగత సహకారాన్ని అందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడితే సహకార సంఘాలు, కార్మిక సంఘాల అభివృద్ధికి ప్రత్యేక ప్రభుత్వ విధానాలను రూపొందిస్తామని చెప్పారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని డివిజన్ల వారీగా కార్యకర్తలతో ఈ రోజు నుంచి పది రోజుల పాటు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా బీఆర్ఎస్ ప్రజలతోనే ఉంటుందని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, నాయకులు పులి రజినీకాంత్, ఇమ్మడి రాజు, ఆటో కార్మిక సంఘం నాయకులు ఉప్పుల రాజేందర్, రామ్‌చందర్, రవీందర్, సురేష్, గణేష్, రవి, సుదర్శన్, సమీర్, శరత్, నాగరాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఏఎస్ గంధం చంద్రుడు గారి హృదయాన్ని కదిలించిన "నా సర్టిఫికెట్ కథ"

**(జై భీమ్ ఎడిటర్ స్పెషల్)**



ఆంధ్రప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారి గంధం చంద్రుడు తన బాల్య జీవితంలోని ఓ విషాదకరమైన సంఘటనను సోషల్ మీడియాలో పంచుకున్నారు. 1992లో కేవలం 11 సంవత్సరాల వయస్సులో నవోదయ పాఠశాలలో ప్రవేశం కోసం అవసరమైన కుల ధృవీకరణ పత్రం (క్యాస్ట్ సర్టిఫికెట్ ) తీసుకునేందుకు కొలిమిగుండ్ల మండల రెవెన్యూ కార్యాలయానికి ఒంటరిగా వెళ్లినట్లు ఆయన గుర్తుచేసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు మండల కార్యాలయం ఎదుట ఒక ముళ్లకంప చెట్టు కింద ఆకలితో, ఎండలో గంటల తరబడి ఎదురుచూసిన బాలుడు చంద్రుడు. చివరకు సర్టిఫికెట్ సిద్ధమైనప్పటికీ, కార్యాలయంలోని ఓ ఉద్యోగి అతని జేబులో ఉన్న చివరి డబ్బును కూడా తీసుకున్నట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి ఇంటికి వెళ్లేందుకు బస్సు చార్జీ కూడా లేకపోవడంతో, సుమారు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న తన అత్తగారి ఊరికి కాలినడకన వెళ్లినట్లు తెలిపారు. ఆకలి, అలసట, భయం మధ్య సాగిన ఆ ప్రయాణం జీవితాంతం మరచిపోలేని జ్ఞాపకంగా మిగిలిందన్నారు. ఇదే సమయంలో, ఇంటికి తిరిగి రాని తన కుమారుడి కోసం తల్లిదండ్రులు రాత్రంతా ఆందోళన చెందారని, ఫోన్లు లేని ఆ రోజుల్లో తమ బాధను మాటల్లో చెప్పలేమని ఆయన వివరించారు. ఒక చిన్నారి ఎదుర్కొన్న అవమానం, పేదరికం, కష్టాలు నేడు అతడిని భారత పరిపాలనా సేవలో ఉన్నత స్థానానికి చేర్చాయని ఈ కథ స్పష్టం చేస్తోంది. ప్రస్తుతం ఐఏఎస్ అధికారిగా వేలాది మందికి సేవలందిస్తున్న గంధం చంద్రుడు గారి ఈ జీవితగాథ సోషల్ మీడియాలో అనేక మందిని కదిలిస్తోంది. "ఒక సర్టిఫికెట్ కోసం కన్నీళ్లు పెట్టుకున్న బాలుడు... నేడు వేలాది మందికి న్యాయం చేసే అధికారిగా నిలిచాడు"అంటూ నెటిజన్లు స్పందిస్తున్నారు.




డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# ఎస్సీ కార్పొరేషన్ రుణాల్లో లబ్ధిదారులకు అన్యాయం?

**అర్హత ఉందా లేదా అనేదే అసలు ప్రశ్న...**
**ఎంపికైన లబ్ధిదారుల జాబితాను గోప్యంగా ఉంచడంపై అనుమానాలు**

**హన్మకొండ జిల్లా, 7 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

ప్రభుత్వం ఎస్సీ వర్గాల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధి ప్రోత్సాహం కోసం అమలు చేస్తున్న ఎస్సీ కార్పొరేషన్ రుణాల పంపిణీ ప్రక్రియపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో నిజమైన అర్హులను ఎంపిక చేస్తున్నారా? లేక రాజకీయ సిఫార్సులు, పలుకుబడి కలిగిన వ్యక్తులకే ప్రాధాన్యత ఇస్తున్నారా? అనే ప్రశ్నలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా ఎంపికైన లబ్ధిదారుల పూర్తి జాబితాను బహిరంగంగా ప్రకటించకుండా గోప్యంగా ఉంచడంపై తీవ్ర సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ఎంపికైన లబ్ధిదారుల జాబితాలను ప్రజల పరిశీలన కోసం అందుబాటులో ఉంచడం ఆనవాయితీ. అయితే ఎస్సీ కార్పొరేషన్ రుణాల విషయంలో అనేక ప్రాంతాల్లో ఎంపికైన వారి పేర్లు, అర్హతల వివరాలు, ఎంపికకు అనుసరించిన ప్రమాణాలను వెల్లడించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. గ్రామ, మండల స్థాయిలో క్షేత్ర పరిశీలన చేసి అర్హులైన వారిని గుర్తించి ఎంపిక చేయాల్సి ఉండగా, తుది నిర్ణయ బాధ్యతను ఎంపీడీవో కమిటీలపై నెట్టివేస్తూ సంబంధిత అధికారులు బాధ్యత నుంచి తప్పించుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అర్హత ప్రమాణాలను పూర్తిస్థాయిలో పరిశీలించకుండానే కొందరిని ఎంపిక చేశారనే ఆరోపణలు కూడా వస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు లేదా ప్రభావశీలుల సిఫార్సుతో అర్హతలు లేని వ్యక్తులు కూడా లబ్ధిదారుల జాబితాలో చోటు దక్కించుకున్నారనే ప్రచారం జరుగుతోంది. అర్హత లేకపోయినా పలుకుబడి ఉంటే రుణం మంజూరు అవుతోందనే ఆరోపణలు బాధితుల నుంచి వినిపిస్తున్నాయి. దీనివల్ల నిజంగా పేదరికంలో ఉన్న, స్వయం ఉపాధి కోసం రుణాలపై ఆధారపడిన ఎస్సీ యువత, మహిళలు మరియు నిరుద్యోగులు అవకాశాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్హత పొందిన లబ్ధిదారుల జాబితాను ఎందుకు గోప్యంగా ఉంచుతున్నారనే ప్రశ్న కూడా బలంగా వినిపిస్తోంది. ఎంపికైన వారి పేర్లు, ఆదాయ వివరాలు, అర్హతల ప్రమాణాలు, పరిశీలన నివేదికలు ప్రజలకు అందుబాటులో ఉంచితే పారదర్శకత పెరుగుతుందని, అనర్హులు ఎంపికయ్యారో లేదో కూడా స్పష్టమవుతుందని సామాజిక వర్గాల ప్రతినిధులు పేర్కొంటున్నారు. అయితే ఈ వివరాలను బయటపెట్టకపోవడం వల్ల ఎంపిక ప్రక్రియపై అనుమానాలు మరింత పెరుగుతున్నాయని అంటున్నారు. సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) ద్వారా ఎంపికైన లబ్ధిదారుల పూర్తి జాబితా, ఎంపిక విధానం, క్షేత్రస్థాయి విచారణ నివేదికలు, కమిటీ సమావేశాల తీర్మానాలు, అర్హతల పరిశీలనకు సంబంధించిన పత్రాలను వెల్లడించాలని సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. జాబితా బహిరంగమైతే ఎవరు నిజమైన అర్హులు, ఎవరు అనర్హులు, ఏ ప్రాతిపదికన ఎంపిక జరిగిందనే అంశాలు ప్రజలకు తెలిసే అవకాశం ఉంటుందని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం ఎస్సీ వర్గాల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన ఈ పథకాలు రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా నిజమైన అర్హులకు చేరేలా అమలు కావాలని ప్రజలు కోరుతున్నారు. లబ్ధిదారుల ఎంపికలో పూర్తి పారదర్శకత పాటిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే మొత్తం ఎంపిక ప్రక్రియపై స్వతంత్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని సామాజిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.




## మద్యంపై జయగిరి యుద్ధం..!

**మద్యానికి జయగిరి చెక్..!**
**మద్యపాన రహిత గ్రామంగా మారేందుకు మహత్తర సంకల్పం**
**గ్రామసభ ఏకగ్రీవ తీర్మానం.. అధికారుల, పోలీసు శాఖ, వైన్స్ యాజమాన్య మద్దతుతో ముందుకు జయగిరి**




**హసన్‌పర్తి, 7 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలోని జయగిరి గ్రామాన్ని సంపూర్ణ మద్యపాన రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా ముందుకు సాగుతున్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న నిర్వహించిన గ్రామసభలో మద్యపాన నిషేధంపై ఏకగ్రీవ తీర్మానం ఆమోదించడంతో ఈ దిశగా చర్యలు వేగవంతమయ్యాయి. గ్రామ యువత భవిష్యత్తు, కుటుంబాల సంక్షేమం, మహిళల భద్రత, సామాజిక శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని గ్రామంలో మద్యపానాన్ని పూర్తిగా నిరోధించాలని గ్రామసభ నిర్ణయించింది. ఈ తీర్మానాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన సహకారం కోరుతూ జయగిరి గ్రామ సర్పంచ్ తాళ్లపెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామ ప్రతినిధుల బృందం సంబంధిత శాఖల అధికారులు, తెలంగాణ వైన్స్ యాజమాన్యాన్ని కలిసి వినతిపత్రాలు సమర్పించింది. తెలంగాణ వైన్స్ యాజమాన్యాన్ని కలిసి గ్రామంలో మద్యపాన నిషేధ తీర్మానం అమలుకు సహకరించాలని కోరగా, జయగిరిని మద్యపాన నిషేధిత గ్రామంగా తీర్చిదిద్దే ప్రయత్నాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని వారు హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు తీసుకున్న ఈ నిర్ణయం సమాజానికి ఆదర్శప్రాయంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. అనంతరం కాజీపేట ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డిని కలిసి గ్రామసభ తీర్మానం అమలుకు పోలీసు శాఖ సహకారం అందించాలని కోరగా, గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా మద్యపాన నిషేధానికి ముందుకు రావడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. జయగిరిని మద్యపాన రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన సహకారం, సూచనలు అందిస్తామని హామీ ఇచ్చారు. తదుపరి హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ ఆకునూరి మహేందర్‌ను కలిసి వినతిపత్రం అందజేయగా, గ్రామంలో మద్యపాన నియంత్రణ చర్యలను మరింత పటిష్ఠంగా అమలు చేసేందుకు పోలీసు శాఖ అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. అక్రమ మద్యం విక్రయాలు, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ తాళ్లపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గ్రామంలో మద్యపాన నిర్మూలన ద్వారా యువతను చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచడం, కుటుంబాల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం, ఆరోగ్యకరమైన సామాజిక వాతావరణాన్ని నెలకొల్పడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి మద్యపాన రహిత వాతావరణం ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు సభ్యులు యాటకాల రంజిత్ కుమార్, 8వ వార్డు సభ్యులు కొంగొండ హేమంత్ కుమార్, బత్తిని సుమన్, తాళ్లపల్లి చిరంజీవి, గీకురు అశోక్, యాటకాల సుమన్, తాళ్లపల్లి బాలకృష్ణ, తాళ్లపల్లి హరీష్ తదితరులు పాల్గొన్నారు. జయగిరి గ్రామాన్ని సంపూర్ణ మద్యపాన రహిత గ్రామంగా తీర్చిదిద్దే లక్ష్య సాధనలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు శాఖతో పాటు అన్ని వర్గాల ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. జయగిరి తీసుకున్న ఈ నిర్ణయం ఇతర గ్రామాలకు సైతం ఆదర్శంగా నిలవాలని గ్రామ పెద్దలు ఆకాంక్షించారు.



## సోమవారం ప్రజావాణి.. ప్రజల సమస్యల పరిష్కారానికి వినతుల స్వీకరణ



**హన్మకొండ, 7 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి ప్రజావాణి కార్యక్రమంతో పాటు హనుమకొండ, పరకాల రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లో డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలతో హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులతో పరిశీలించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు.

## తెలంగాణ దర్శన్‌లో కాకతీయ వైభవ అధ్యయనం చేసిన ట్రైనీ ఐఏఎస్ అధికారులు

**వరంగల్, 7 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం "తెలంగాణ దర్శన్" అధ్యయన పర్యటనలో భాగంగా 2025 బ్యాచ్‌కు చెందిన ట్రైనీ ఐఏఎస్ అధికారులు రెండు రోజుల పాటు కాకతీయుల చారిత్రక రాజధాని వరంగల్‌లో పర్యటించి, చరిత్ర, సంస్కృతి, పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన పెంపొందించుకున్నారు. పర్యటనలో భాగంగా అధికారులు యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చోటు దక్కించుకున్న రామప్ప దేవాలయం, వరంగల్ కోట, వెయ్యి స్తంభాల దేవాలయం, భద్రకాళి దేవాలయం వంటి కాకతీయుల వైభవాన్ని ప్రతిబింబించే చారిత్రక కట్టడాలను సందర్శించారు. ఈ సందర్భంగా కాకతీయుల పరిపాలనా నైపుణ్యం, శిల్పకళా సంపద, సాగునీటి వ్యవస్థలు, సాంస్కృతిక వారసత్వం గురించి తెలుసుకున్నారు. అలాగే దేశంలోనే ఆదర్శ సహకార సంస్థగా గుర్తింపు పొందిన ముల్కనూర్ సహకార సంఘాన్ని సందర్శించి గ్రామీణాభివృద్ధి, సహకార వ్యవస్థల నిర్వహణ, రైతు సంక్షేమ కార్యక్రమాల అమలుపై అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్‌లను కలిసి జిల్లా పరిపాలన, ప్రజా సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలు, శాంతిభద్రతల నిర్వహణ తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. పర్యటనకు లైజన్ అధికారిగా వ్యవహరించిన అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్యకిరణ్ కాకతీయుల చరిత్ర, సాగునీటి వనరుల అభివృద్ధి, దేవాలయ నిర్మాణ శిల్పకళ, సాంస్కృతిక వారసత్వం, ప్రజా సంక్షేమ దృక్పథం వంటి అంశాలను ట్రైనీ అధికారులకు సమగ్రంగా వివరించారు. కాకతీయులు నిర్మించిన చెరువులు, సాగునీటి వ్యవస్థలు, అద్భుతమైన శిల్పకళా సంపద నేటికీ ప్రజలకు ఉపయోగపడుతున్నాయని, వారి పరిపాలనా విధానం ఆధునిక పాలనకు సైతం ఆదర్శంగా నిలుస్తోందని ట్రైనీ అధికారులు అభిప్రాయపడ్డారు. పర్యటన ముగింపు సందర్భంగా హరిత హోటల్‌లో బస చేసిన ట్రైనీ ఐఏఎస్ అధికారులకు తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ తరఫున రామప్ప దేవాలయం, భద్రకాళి దేవాలయాల ప్రతిరూపాలతో రూపొందించిన ప్రత్యేక జ్ఞాపికలను అందజేశారు. ఈ పర్యటన విజయవంతం కావడంలో స్థానిక రెవెన్యూ, పోలీసు, పర్యాటక శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో విశేష కృషి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.



## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి





**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

వికారాబాద్ జిల్లా పూడూరు మండలం మాటుగూడెం గ్రామంలో, ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన చూపిన మార్గం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అంబేద్కర్ సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జూన్ 20న జాతీయ లాక్ అదాలత్.. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

**వరంగల్, 07 జూన్ 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**



న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జూన్ 20న నిర్వహించనున్న జాతీయ లాక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ కోరారు. వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల పరిధిలోని క్రిమినల్, సివిల్, భూ తగాదాలు, మోటార్ ప్రమాదాల పరిహారం, బ్యాంకు, ఇన్సూరెన్స్ తదితర రాజీపడదగిన కేసులను ఇరు పక్షాల అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని ఆయన తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం వేగవంతంగా జరిగి, సమయం, ధనం ఆదా అవుతాయని పేర్కొన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని పరస్పర అంగీకారంతో తమ వివాదాలను పరిష్కరించుకోవాలని సీపీ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు.

## కిషన్ రెడ్డి సంగతి జూన్ 15 తర్వాత తేలుస్తా..

**బరాబర్ జవాబిస్తా: సీఎం రేవంత్ రెడ్డి**
**హైదరాబాద్ అభివృద్ధిని కేంద్ర మంత్రి అడ్డుకుంటున్నారని తీవ్ర ఆరోపణలు**
**మెట్రో, మూసీ, రీజనల్ రింగ్ రోడ్డు పనులకు ఆటంకాలు సృష్టిస్తున్నారని విమర్శ**
**ఉప్పల్ నియోజకవర్గంలో రూ.1600 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
**రాజకీయాలకు అతీతంగా నగరాభివృద్ధికి కట్టుబడి ఉన్నానని స్పష్టీకరణ**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి కిషన్ రెడ్డి అడుగడుగునా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. జూన్ 15వ తేదీ తర్వాత ఆయన సంగతి బరాబర్‌గా తేలుస్తానని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఉప్పల్‌లో రూ.1600 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. "తెలంగాణ ప్రజలతో గోక్కున్నవాడు ఎవరూ బాగుపడలేదు" అంటూ రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ మెట్రో విస్తరణ, మూసీ నది ప్రక్షాళన, రీజనల్ రింగ్ రోడ్డు వంటి కీలక ప్రాజెక్టులకు కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి కాళ్లల్లో కట్టెలు పెట్టి ఆపుతున్నారని ఆయన ఆరోపించారు. "రీజనల్ రింగ్ రోడ్డు అనుమతుల కోసం నేను యాభై సార్లు ఢిల్లీకి వెళ్లాను, ప్రధానిని కలిశాను. దీనిపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత కిషన్ రెడ్డికి లేదా? హైదరాబాద్ ప్రజలు ఆయనకు ఓట్లు వేయలేదా?" అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అన్ని అనుమతులు వచ్చాక మెట్రో విస్తరణను అడ్డుకుంటున్నారని, మూసీ అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే, మిగిలిన 25 లక్షల టన్నులను కేంద్రంతో కొనిపించే బాధ్యత కిషన్ రెడ్డికి లేదా అని నిలదీశారు. బీజేపీలో ఉంటూనే చీకట్లో ఇతరులతో కిషన్ రెడ్డి సహకారం తీసుకుంటున్నారని, గతంలో కుమ్మక్కు రాజకీయాలు చేసినందుకే ప్రజలు ఓడించారని గుర్తుచేశారు. అభివృద్ధి విషయంలో తాను రాజకీయాలకు అతీతంగా పనిచేస్తానని సీఎం స్పష్టం చేశారు. "నిజంగా నేను రాజకీయం చేస్తే, బీఆర్ఎస్ నేత బండారు లక్ష్మారెడ్డి తండ్రిగారైన బండారు రాజిరెడ్డి పేరును ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌కు పెట్టేవాడిని కాదు. ఈ ప్రాంతానికి ఆయన చేసిన సేవలను గుర్తించాం" అని తెలిపారు. అభివృద్ధి కోసం కలిసి వస్తే ఎల్బీ స్టేడియంలో కిషన్ రెడ్డికి గండపెండేరం తొడుగుతామని, కానీ ఆయన సహకరించడం లేదని అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం వల్లే తాను ఈరోజు ముఖ్యమంత్రిగా ఉన్నానని, కొడంగల్‌లో ఓడిపోయిన తనను ఇక్కడి ప్రజలే ఆశీర్వదించి గెలిపించారని రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. మల్కాజిగిరిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని, అందులో భాగంగానే పరిపాలన సౌలభ్యం కోసం మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని వివరించారు. మూసీ ప్రక్షాళన రెండో దశను నాగోల్ నుంచి గౌరెల్లి వరకు చేపడతామని, వంద రోజుల్లో కార్యాచరణ ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.